Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Senior Category – Telugu Poem Recitation

- **Practice and memorize any 1 poem from below**
- **Bonus points for reciting 1 additional poem.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts + 2 bonus pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts + 2 bonus pts)**
  - **Bhavam (Sense of understanding of the poem) (5 pts + 2 bonus pts)**
  - **Fluency in recitation (5 pts + 2 bonus pts)**

ఉ. ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండు లీనమై

ఎవ్వని యందుడిందు పరమేశ్వరు డెవ్వడు మూలకారణం

బెవ్వడనాది మధ్యలయు డెవ్వడు సర్వము దాన యైన వా

డెవ్వడు వాని నాత్మభవుస్ ఈశ్వరునే శరణంబు వేడెదస్.

శా. లా వొక్కింతయు లేదు ధైర్యము విలోలం బయ్యె ప్రాణంబులుస్

ఠావుల దప్పెను మూర్ఛ వచ్చె తనువుస్ డస్సె శ్రమం బయ్యెడిస్

నీవే తప్ప నితః పరంబెరుగ మన్నింపం దగుస్ దీనునిస్

రావే యీశ్వరాకావవే ! వరద !సంరక్షింపు భద్రాత్మకా!

చ. చదువది యెంత గల్గిన, రసజ్ఞత యించుక చాలకున్న యా

చదువు నిరర్థకంబు, గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం ,

పదునుగ మంచికూర నలపాకము చేసిన నైన, నందు నిం

పొదవెడు నుప్పు లేక, రుచి పుట్టగ నేర్చునుట య్య భాస్కరా!

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Senior Category – Telugu Prose Reading

- **Pick, Practice and Read any 1 prose below.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
  - **Bhavam (Sense of understanding of what you are reading) (5 pts)**
  - **Fluency in reading (5 pts)**

### ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది.

ధర్మోరక్షతి రక్షితాః ఇది మన భారతీయ సంప్రదాయాన్ని చెప్పే సూక్తి. ధర్మం అంటే ఏమిటి? ఈ ప్రశ్నకు అనేక సమాధానయాలు ఉన్నాయి. దీనికి ఉత్తమమైన సమాధానం గా దీనిని పెద్దలు చెప్పారు. "ఇహలోక, పరలోకాలకు అనుకూలమైన ఆచరణను పాటించడమే ధర్మము.

"మహాభారతం ప్రకారం" దేని వలన ప్రతి మనిషి జీవనం సాగుతుందో, దేని వలన ధనమూ, కోరికలూ పొందగలమొ దానినే ధర్మము అంటారు.

జాతి ధర్మమూ, కుల ధర్మమూ, దేశ ధర్మము అని ఒక జాతికి, ఒక కులానికి, ఒక దేశానికి ప్రత్యేక ధర్మాలు ఉంటాయి.

శ్రేయస్సును కోరే వ్యక్తి మనస్సును ఎప్పుడూ ధర్మం మీద నిలపాలి. మరణించిన తరువాత ధర్మం ఒక్కటి మాత్రమే జీవుడిని వెన్నంటి వస్తుంది. ఎక్కడ ధర్మం నిలిచి ఉంటుందో అక్కడ జయం కలుగుతుంది.

కలియుగంలో ధర్మం ఒక పాదంతో మిగిలివుంది. కాబట్టి మనుషుల స్వభావాలు కలుషితం అవుతున్నాయి. సర్వ ప్రాణులకూ హితం కలిగించే పనిని చేస్తూ, ఆచరణలో ధర్మాన్ని పాటిస్తూ జీవించడమే మనిషి చేయవలసింది.

# పక్షుల ఐక్యత

ఒక అడవిలో ఒక పక్షుల గుంపు వుండేది. గంతులు వేస్తూ, కిచ కిచ చప్పుడు చేస్తూ అవి ఎప్పుడు కలిసి ఎగురుతూ ఉండేవి.

ఒక రోజు అలాగే కలిసి ఎగురుతుంటే, నేల మీద బోలెడన్ని ధాన్యపు గింజలు కనిపించాయి.

పక్షులంతా ధాన్యం తిందామని నేల దిగంగానే ఇద్దరు మనుషులు ఆ పక్షులను వల వేసి పట్టేశారు.

పక్షులన్నీ ఎవరికి వారు ఆందోళనగా తగిన బలంతో రెక్కలు కొట్టుకోవడం మొదలెట్టాయి. కానీ వలలోంచి బయట పడలేక పోయాయి.

పక్షుల రాజు, ‘‘ఇలా కాదు! ఎవరికి వారు రెక్కలు కొట్టుకుంటే లాభం లేదు. అందరం కలిసి, వలను మన పక్షి ముక్కులతో పట్టుకుని, ఒకటే సారి రెక్కలు ఆడిద్దాము. అప్పుడు మనం వలతో సహా ఎగిరిపోవచ్చు.” అని ఆదేశించాడు.

పక్షులంతా ఐకమత్యం తో రాజు చెప్పినట్టు చేసారు. అనుకున్నట్టే వలతో పాటు ఎగిరిపోయారు.

మనుషులు కింద ఆశ్చర్యంతో చూస్తూ ఉండి పోయారు. కాస్సేపటికి తరవడం మొదలెట్టారు కానీ అప్పటికి పక్షులు చాలా పైకి ఎగిరిపోయాయి.

పక్షులకు మిత్రులైన ఎలుకల దగ్గిరికి ఎగురుకుంటూ వెళ్లి, ఎలుకలను సహాయం కోరాయి. ఎలుకలు చక చక వలను పళ్ళతో కొరికి ముక్కలు ముక్కలు చేసేసాయి.

ఇలా పక్షులు అన్నీ ప్రాణాపాయ స్థితి లోంచి బయట పడి పది కాలాల పాటు సంతోషంగా వున్నాయి.

Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి

A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Senior Category – Telugu Speaking

- **Pick, Practice and speak on any 1 topic from below.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
  - **Bhavam (Sense of understanding of what you are speaking) (5 pts)**
  - **Fluency in articulation (5 pts)**

Prepare and Present a short speech on any of the following topics in తెలుగు:

1) నేను చూసిన అమెరికా

2) భారతదేశంలోని ఆటలు

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Junior Category – Telugu Poem Recitation

- **Practice and memorize any 1 poem from below**
- **Bonus points for reciting 1 additional poem.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts + 2 bonus pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts + 2 bonus pts)**
  - **Bhavam (Sense of understanding of the poem) (5 pts + 2 bonus pts)**
  - **Fluency in recitation (5 pts + 2 bonus pts)**

### Poem Recital

**Poem 1**

కోపమునను ఘనత కొంచమై పోవును

కోపమునను మిగుల గోడు గలుగు

కోపమడచె నేని కోర్కెలు నీడేరు

విశ్వదాభిరామ వినుర వేమ

**Poem 2**

బలవంతుడ నాకేమని

పలువురతో నిగ్రహించి పలుకుట మేలా

బలవంతమైన సర్పము

చలిచీమల చేత జిక్కి చావదె సుమతీ

**Poem 3**

కులములో నొకడు గుణవంతుడుండిన

కులము వెలయు వాని గుణము చేత

వెలయు వనములోన మలయజం బున్నట్లు

విశ్వదాభిరామ వినుర వేమ

**Poem 4**

ఏరకుమీ కసుకాయలు

దూరకుమీ బంధుజనుల దోషము సుమ్మీ

పారకుమీ రణమందున

మీరకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ!

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Junior Category – Telugu Prose Reading

- **Pick, Practice and Read any 1 prose from below.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
  - **Bhavam (Sense of understanding of what you are reading) (5 pts)**
  - **Fluency in reading (5 pts)**

### చీమ తెలివి

ఒక అడవిలో చీమ, ఏనుగు స్నేహంగా ఉండేవి. ఒక కోతికి ఇది నచ్చలేదు. వాటి స్నేహం చెడగొట్టడానికి ప్రయత్నం చేసింది. ఏనుగు దగ్గరికి వెళ్ళి, చీమపై లేనిపోని అబద్ధాలు చెప్పింది.

ఏనుగు చీమ దగ్గరికి వచ్చి, "నా గురించి నువ్వు చాలా చెడ్డగా మాట్లాడావని తెలిసింది. ఇలా చేయవచ్చా?", అని అడిగింది.

అప్పుడు చీమ ఏనుగుతో ఇలా అంది - "మీరు బలమైన వారే కావచ్చు. కానీ మేము చేయగల పనులు కొన్ని మీరు చేయలేరు". ఆ మాటకి ఏనుగుకు కోపం వచ్చింది. ఇద్దరూ పోటీ పడ్డారు. ముందు ఏనుగు చెట్లకొమ్మల్ని విరిచి తినివేసింది.

చీమ "నేను ఒక పని చేస్తాను, అది నువ్వు చేయలేవు", అన్నది. "సరే చూద్దాం", అన్నది ఏనుగు. చీమ ఏనుగు కాళ్ళ మీదుగా పాకి, పైకి వచ్చింది. ఏనుగు బుగ్గ మీదకి వచ్చి, దానిపై ముద్దు పెట్టింది. "నీవు గెలవాలంటే, నా బుగ్గ మీద ముద్దు పెట్టాలి" అంది. "అంత వరకూ మనం స్నేహంగా ఉండాలి" అంది.

చీమ తెలివికి ఏనుగు తెల్లబోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా ముద్దు పెట్టలేక పోయింది, వాటి స్నేహం ఇంకా కొనసాగుతూనే ఉంది.

# నూతిలోని నీళ్ళు

అనగనగా ఒక జమిందారు, రైతుకి ఒక నుయ్యి అమ్మాడు.

ఆ రైతు మరునాడు నూతిలోంచి నీళ్ళు తీసుకోవడానికి వెళ్తే జమిందారు ఆపేసాడు. "నేను నీకు నుయ్యి అమ్మాను కానీ, అందులోని నీళ్ళు అమ్మలేదు, అవి నావి. ఆ నీళ్ళు కావాలంటే తగిన రొక్కం ఇచ్చి నీళ్ళు తోడుకో!" అన్నాడు.

రైతుకి జమిందారు వేసిన ఎత్తుపై కోపం వచ్చింది. జమిందారుకి, రైతుకి గొడవ మొదలైంది.

మధ్యవర్తిగా బీర్బాల్ ని సమాధానం చెప్పమన్నారు.

బీర్బల్ కొంచం సేపు ఆలోచించి, జమిందారు తో ఇలా అన్నాడు, ‘‘సరే, నువ్వు నుయ్యి ఒక్కటే అమ్మావు, నీళ్ళు అమ్మలేదని ఒప్పుకుందాము. కాని అలా అయితే నీకు నూతిలో నీళ్ళు పెట్టుకునే అరహత లేదు. నీ నీళ్లన్నీ వెంటనే ఇంకెక్కడికైనా మార్చేకో. లేదా, రైతుకి నువ్వే నూతిలో నీళ్ళు పెట్టుకుంటున్నందుకు అద్దె ఇవ్వాలి." ఇలా బీర్బల్ తీర్మానం ఇచ్చాడు.

బీర్బల్ తెలివి తేటల మూలంగా తన దగా విఫలం అయ్యిందని జమీందారు కి అర్ధం అయ్యింది. గొడవ మానేసి నూతిలోని నీళ్ళు కూడా రైతువే అని ఒప్పుకున్నాడు.

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166



# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Junior Category – Telugu Speaking

- **Pick, Practice and speak on any 1 topic from below.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
  - **Bhavam (Sense of understanding of what you are speaking) (5 pts)**
  - **Fluency in articulation (5 pts)**

Prepare and Present a short speech on any of the following topics in తెలుగు:

1) మా పాఠశాల (స్కూల్)

2) అమెరికాలోని ఒక గుడి.

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Sub-Junior Category – Telugu Poem Recitation

- **Practice and memorize any 1 poem from below**
- **Bonus points for reciting 1 additional poem.**
- **Judging will be based on following.**
  - **UchchAraNa (Pronunciation) (5 pts + 2 bonus pts)**
  - **Pada Vibhajana (Division of the text) (5 pts + 2 bonus pts)**
  - **Bhavam (Sense of understanding of the poem) (5 pts + 2 bonus pts)**
  - **Fluency in recitation (5 pts + 2 bonus pts)**

**Poem 1**

ఉపకారికి నుపకారము

విపరీతము గాదు సేయ, వివరింపంగా

నపకారికి నుపకారము

నెపమెన్నక చేయువాడు నేర్పరి సుమతీ!

**Poem 2**

చేతులారంగ శివుని పూజింపబడేని

నోరు నొవ్వంగ హరి కీర్తి నుడువడేని

దయయు సత్యంబు లోనుగా తలపడేని

కలుగ నేటికి తల్లుల కడుపు చేటు.

**Poem 3**

ఎప్పుడు సంపద గలిగిన

అప్పుడు బంధువులు వత్తురది ఎట్లన్నన్

తెప్పలుగ చెరువు నిండిన

కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ!

**Poem 4**

గంగిగోవు పాలు గరిటడైనను చాలు

కడివెడైన నేమి ఖరము పాలు

భక్తిగలుగు కూడుపట్టెడైనను చాలు

విశ్వదాభిరామ వినుర వేమ

Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి

A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166

# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Sub-Junior Category – Telugu Prose Reading

- **Practice and Read the prose below.**
- **Judging will be based on following.**
    - **UchchAraNa (Pronunciation) (5 pts)**
    - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
    - **Bhavam (Sense of understanding of what you are reading) (5 pts)**
    - **Fluency in reading (5 pts)**

### సంక్రాంతి పండుగ

సంక్రాంతి మూడు రోజుల పండుగ.  మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమ.  చలికాలంలో, హేమంత ఋతువులో, పుష్య మాసంలో ఈ పండుగ వస్తుంది.  భోగి పండుగ రోజు తెల్లవారుజామున లేచి భోగి మంటలు వేస్తారు.  ఆ భోగి మంటలలో కొత్త బియ్యంతో ఓ కుండలో పాయసాన్నం వండుతారు. చిన్న పిల్లలకి రేగు పళ్ళూ, చిల్లర నాణాలతో భోగి పళ్ళు పోస్తారు. ఆవు పేడతో గొబ్బెమ్మలు చేస్తారు. కొంతమంది బొమ్మల కొలువు పెడతారు.  ఈ పండుగకి ముగ్గులు, రంగవల్లులు చేయడం ప్రత్యేకత.  అలాగే హరిదాసులు, గంగిరెద్దులూ ఈ పండుగ సమయంలో సందడి చేస్తారు.

Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
A 501 (c) Non Profit org, Tax ID : 22-2534166



# 2018 సంక్రాంతి సందర్భంగా తెలుగు పోటీలు

## Sub-Junior Category – Telugu Speaking

- **Pick, Practice and speak on any 1 topic from below.**
- **Judging will be based on following.**
    - **UchchAraNa (Pronunciation) (5 pts)**
    - **Pada Vibhajana (Division of the text) (5 pts)**
    - **Bhavam (Sense of understanding of what you are speaking) (5 pts)**
    - **Fluency in articulation (5 pts)**

తాతయ్య గురించి

అమెరికాలో జూలై 4th గురించి